بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 05.01.2024 (Telugu)**

# వక్ఫె జదీద్ 66వ సంవత్సరంలో అహ్మదియ్యహ్ సంస్థ సభ్యులు ప్రపంచవ్యాప్తంగా అందించిన ధన త్యాగాల విశ్వాసభరిత ప్రస్తావన, 67వ వార్షిక ఆరంభ ప్రకటన పాలస్తీనా పీడితుల కొరకు దుఆ చేయాలని మరోసారి పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 06.01. 2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَ رَسُوۡلُهٗ۔ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۝ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۝ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۝ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۝ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۝ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۝ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۝ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۝ يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا هَلۡ اَدُلُّكُمۡ عَلٰى تِجَارَةٍ تُنۡجِيۡكُمۡ مِّنۡ عَذَابٍ اَلِيۡمٍ۝ تُؤۡمِنُوۡنَ بِاللّٰهِ وَرَسُوۡلِهٖ وَتُجَاهِدُوۡنَ فِيۡ سَبِيۡلِ اللّٰهِ بِاَمۡوَالِكُمۡ وَاَنۡفُسِكُمۡ ؕ ذٰلِكُمۡ خَيۡرٌ لَّكُمۡ اِنۡ كُنۡتُمۡ تَعۡلَمُوۡنَ۝ يَغۡفِرۡ لَكُمۡ ذُنُوۡبَكُمۡ وَيُدۡخِلۡكُمۡ جَنّٰتٍ تَجۡرِيۡ مِنۡ تَحۡتِهَا الۡاَنۡهٰرُ وَمَسٰكِنَ طَيِّبَةً فِيۡ جَنّٰتِ عَدۡنٍ ؕ ذٰلِكَ الۡفَوۡزُ الۡعَظِيۡمُ۝

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అస్సఫ్ అధ్యాయపు సూక్తులు 11 నుండి 13 వరకు పఠించి ఇట్లనిరి.

ఓ విశ్వాసులారా! మిమ్ము బాధాకరమైన శిక్ష నుండి తప్పించు ఒక వ్యాపార వార్తను నేనిత్తునా? (ఆ వ్యాపారము) మీరు అల్లాహ్‌ను, అతని ప్రవక్తను విశ్వసించుము. అల్లాహ్ కొరకు తమ ధనములతో, తమ ప్రాణములతో యుద్ధము చేయుము. మీరు గుర్తెరిగినచో మీకు ఇది చాలా ఉత్తమమైనది. (మీరు ఇట్లు చేసినచో) అతడు మీ పాపములను క్షమించును మిమ్ము పంటకాలువలు ప్రవహించు స్వర్గములలో ప్రవేశింప జేయును. చిరకాలము నుండు స్వర్గములలోని పరిశుభ్రములైన గృహములలో (మిమ్ముంచును) (అతడు మీకిచ్చు) ఈ విజయము గొప్పది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. నేను కూడ మూస్వీ మసీహ్ లక్షణాలతో పంపబడ్డాను. హజ్రత్ ఈసా అలైహిస్సలాం కరుణ, క్షమాపణను బోధించారు. నేను కూడ కరుణ, క్షమాపణ, శాంతి, సంధితో కూడిన ఇస్లామీయ బోధనతో ముహమ్మదీయ మసీహ్‌గా పంపబడ్డాను. ఇప్పటి ఈ కాలము పవిత్ర ఖుర్‌ఆన్ ప్రచార కాలము. ఇప్పటి ఈ కాలము ఖడ్గంతో యుద్ధం చేయు కాలం కాదు. కాని ఇస్లామీయ బోధనను వ్యాపింపజేయడానికి కలంతో చేయు యుద్ధం, ప్రచారంతో చేయు యుద్ధం ఇప్పటికి కొనసాగుతుంది. ఇస్లాం ఆరంభంలో త్యాగాల అవసరమున్నట్లే ఈ యుద్ధంను కొనసాగించడానికి సైతం ప్రాణం, ధనం, గౌరవంను త్యాగం చేయవలసిన అవసరమున్నది.

ఈ కాలంలో సామాజిక ఆధిక్యతను పొందుటకు ప్రపంచంలో చాలా కృషి చేయబడుతుంది. వీరు

ధర్మాణ్ణి మరచిపోయారు, ప్రాపంచికం వైపు ఎక్కువ ఆకర్షణ గలదు. వ్యాపారాలలో ఆధిక్యత, ప్రాపంచిక వసతులను పొందుటకు ప్రజలు తమ దృష్టిని అత్యధికంగా మల్లించుటకు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి తరుణంలో ధర్మ ప్రచారానికి త్యాగాలు అల్లాహ్ తఆలా సామీప్యాన్ని పొందుటకు కారణం మరియు సఫల వ్యాపారమగును. ఇదే విషయంను అల్లాహ్ తఆలా ఈ సూక్తులలో ప్రస్తావించెను.

నిశ్చయంగా ఈ కాలం మసీహ్ మౌఊద్ కాలం. ఈ కాలంలో ప్రత్యేకంగా ధన యుద్ధం ఒక ముఖ్యమైన పని. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల ధన త్యాగం వైపు సూచించాడు. ఇంకోచోట ఇట్లనెను. మీకేమైనది, మీరెందుకు అల్లాహ్ తఆలా మార్గంలో ఖర్చు చేయరు, ఇంకా ఇట్లనెను. అల్లాహ్ తఆలా మార్గంలో ఖర్చు చేయండి, నీ అంతట నీవు నీ వినాశనమును కోరి తెచ్చు కొనకుము. అల్లాహ్ తఆలా ఎవరి రుణం బాకీ ఉంచుకోడు, ఇహ పరలోకంలో విజయమునందించు వ్యార్తను అతనందించెను. సదుద్ధేశంతో అతని మార్గంలో చేయబడిన త్యాగంను అల్లాహ్ తఆలా అనేక రెట్లు పెంచుతాడు. దీనినే అతడు పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించాడు.

అల్లాహ్ తఆలా కృపానుసారం ధర్మం కొరకు ధన త్యాగ ప్రాధాన్యతను అర్థం చేసుకున్నవారు నేడు అహ్మదీయులు మాత్రమే ఉన్నారు. పేద ప్రజల సామాన్య త్యాగాలకు అల్లాహ్ తఆలా ఎంత వరకు ఫలాలను అందిస్తున్నాడో అనే విషయానికి జమాఅత్ ప్రగతి సాక్ష్యంగా ఉన్నది. ఇటువంటి సంఘటనలను తరచుగా నేను ప్రస్తావిస్తుంటాను. నేడు కూడ ప్రస్తావింతును. ఆర్థికంగా మంచి స్థాయిలో ఉన్న అహ్మదీయులు తమ ప్రామాణికాన్ని గమనించే విధంగా ఈ సంఘటనలు కదిలించవలెను.

సగం ఖర్జూరం దానం చేసైనను నరకం నుండి తప్పించుకోండని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారు. లోభితనం నుండి దూరముండవలెనని మరో సందర్భమున తెలిపారు. గత జాతులను ఈ లోభితనమే నాశనం చేసెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల పరిస్థితి ఎట్లుండెననగా ఎప్పుడైనా ధన త్యాగం గురించి ఏదైనా పిలుపు ఇవ్వబడినప్పుడు కూలీ పని చేయుటకు వెళ్లేవారు, వచ్చిన ఆదాయంను అల్లాహ్ తఆలా మార్గంలో ఖర్చు చేసేవారు. ఇటువంటి విధేయులను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడైన హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంనకు కూడ అల్లాహ్ తఆలా ప్రసాదించాడు. అహ్మదియ్య సంస్థ చరిత్ర ఇటువంటి చాలా సంఘటనలతో నిండి ఉన్నది. ఆయా త్యాగధనుల విధేయతను అల్లాహ్ తఆలా వృథా చేయలేదు. ఆయా అనుచరుల మరియు త్యాగధనుల సంతానం అల్లాహ్ తఆలా వారికి ప్రసాదించినదంతా వారి పూర్వీకుల త్యాగాల ఫలితమేనని గుర్తుంచుకోవలెను. అల్లాహ్ తఆలా కృపానుసరం నేడు జమాఅత్‌లోని అధికులు త్యాగం చేయువారే. ఇటువంటి సామెతలు అఫ్రీకాలో కూడ ఉన్నాయి, పాకిస్తాన్‌లో కూడ భారత దేశంలో సైతం ఇటువంటి సామెతలు కనిపిస్తుంటాయి.

సయ్యద్నా హుజూరె అన్వర్ రపబ్లిక్ అఫ్రీకా, ఖజాఖిస్తాన్, ఖిర్ఘీజిస్తాన్, ఫిల్పాయిన్, కేమరూన్, తన్జానియా, టోగో, ఇండోనేషియా, ఆస్ట్రేలియాతో సహా ప్రపంచంలోని అనేక దేశాల విధయేల చందా వఖ్ఫె

జదీద్ గురించి విశ్వాసభరిత సంఘటనలను ప్రస్తావిస్తు ఇట్లనిరి.

సావన్త్‌వాడీ అనగా ఇండియాలో ఒక అహ్మదీ సిరాజ్ గారున్నారు. వారిట్లు తెలిపిరి. నేను ధన త్యాగ శుభాలను నా కండ్లతో చూశాను. కోవిడ్ మహమ్మారి వలన వఖ్ఫె జదీద్ చందా బాకీ ఉండిపోయెను. రెండు మూడు సంవత్సరాల నుండి వారి తోటల కలప వర్షపు నీటి వలన వృథా అగుతుండెను. కొనుగోలు చేసేవారిని వారు వెతికిరి, కాని ఎవరు లభించలేదు. ఇంకా వారిట్లు తెలిపిరి. ఇన్స్‌పెక్టర్ వఖ్ఫె జదీద్ వచ్చి చందా చెల్లించాలని సూచించగా వారు వెంటనే రెండు వేల రూపాయలు తీసి చెల్లించిరి. ఇంకా వారిట్లు తెలిపిరి. కొనుగోలు చేసిన వ్యక్తి ధర నిర్ణయించుకున్నను వచ్చి వస్తువులను తీసుకెళ్లలేదు. రెండు రోజులలోపే అతను వచ్చి ఇరవై వేల రూ॥లు చెల్లించి వస్తువులను మొత్తం తీసుకెళ్లెను. వీరింకా ఇట్లు తెలిపిరి. చందా శుభం వల్లనే అల్లాహ్ తఆలా రెండు వేలను పెంచి ఇరవై వేలు నాకు తిరిగి ఇచ్చెనని నా విశ్వాసం. సంవత్సరాల కొద్ది వృథా అగుతున్న వస్తువులు తర్వాత కూడ వృథా అయ్యే అవకాశముండెను.

ధన త్యాగం గురించి ప్రపంచవ్యాప్త సంఘటనలను ప్రస్తావించిన తర్వాత ఇట్లనిరి. ఎంతటి చక్కటి విధేయులను ప్రపంచ నలు మూలలలో అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంనకు అందించాడు. ఇదొక సుదీర్ఘ పట్టిక. దేనిని ప్రస్తావించాలో దేనిని వదిలిపెట్టాలో నిర్ణయించుట నాకు కష్టమైనది. ఎవరి సంఘటనలను నేను ప్రస్తావించలేక పోయానో వారి వినమ్రత, విధేయతలో ఎలాంటి తగ్గుదల లేదు. వారు అల్లాహ్ తఆలా కొరకు ఈ త్యాగాలు చేశారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మీరు తమ పవిత్ర ధనం ద్వారా ధార్మిక కార్యక్రమాల కొరకు సహకరించవలెనని నేను ఎదురు చూస్తున్నాను. ఎవరికి అల్లాహ్ తఆలా శక్తి, సామర్థ్యం, వెసులుబాటు అందించెనో అతడు ఈ మార్గంలో వెనుకంజ వేయకూడదు. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కంటే అధిక ప్రాధాన్యం తన ధనంకు ఇవ్వకూడదు. తద్వారా అల్లాహ్ తఆలా పవిత్ర ఆత్మ నాకందించిన జ్ఞానములను, అనుగ్రహాలను నాకు సాధ్యమైనంత వరకు నేను రచనల ద్వారా ఆసియా, ఐరోపాలో వ్యాపింపజేయుదును.

అనంతరం హుజూరె అన్వర్ వఖ్ఫె జదీద్ 66వ వార్షిక వివరాలను, 67వ వార్షిక ప్రారంభోత్సవంను ప్రకటిస్తు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారం అంతర్జాతీయ అహ్మదియ్య సంస్థ ఈ సంవత్సరం ఒక కోటి 29 లక్షల 41 వేల పౌండ్లను వఖ్ఫె జదీద్‌లో త్యాగం చేసింది. ఈ నగదు గత సంవత్సరం కంటే 7 లక్షల 18 వేల పౌండ్లు అధికం.

మొత్తంమీద వుసూలు పరంగా ఇంగ్లాండ్ ఈ సంవత్సరం మొదటి స్థానంలో నిలిచిది. అనంతరం కెనడా. కెనడా కూడా మంచిగానే పెంచినది. వారు చందాదారులను కూడ చెప్పారు. ఈ సంవత్సరం ఇది వారి పెద్ద విశిష్టత. తర్వాత జర్మనీ మూడో స్థానంలో నున్నది. నాలుగవ స్థానంలో అమెరికా, తర్వాత పాకిస్తాన్, తర్వాత భారత్, తర్వాత ఆస్ట్రేలియా, తర్వాత మిడిల్ ఈస్ట్ ఒక జమాఅత్, మరల ఇండోనేషియా, మళ్లీ మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్ తర్వాత బెల్జియం.

ఆఫ్రికా జమాఅత్‌లలో మొదటి స్థానంలో మారిషస్ నిలవగా అనంతరం ఘానా, బుర్కీనాఫాసూ. బుర్కీనాఫాసూ పరిస్థితులు చాలా క్షీణించాయి. అయినను ఆఫ్రికాలో అది మూడో స్థానంలో నిలిచినది. అనంతరం తన్జానియా, నైజేరియా, లైబేరియా, గేంబియా, మాలీ, యుగాండా, సీరాలియోన్.

చందాదారుల సంఖ్య 15 లక్షల 50 వేలు. అల్లాహ్ తఆలా కృపానుసారం ఈ సంవత్సరం 44 వేల చందాదారులు కొత్తగా చేరినారు. చందాదారుల పెరుగుదలలో కెనడా మొదటి స్థానంలో నిలవగా తర్వాత తన్జానియా మరల కేమరూన్ మరల నైజేరియా తర్వాత గనీబసావ్ మరియు కొంగోకన్షాసా.

భారత దేశంలో మొదటి పది రాష్ట్రాలు ఇట్లు గలవు. కేరళ, తమిళనాడు, జమ్మూకశ్మీర్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, వెస్ట్ బంగాల్, డిల్లీ, మహారాష్ట్ర.

వుసూలుపరంగా మొదటి పది మజాఅత్‌లు ఇట్లు గలవు. మొదటి స్థానంలో హైద్రాబాద్, కోయంబత్తూరు, ఖాదియాన్, కాలీకట్, మన్జేరి, బంగళూరు, మేలాపాలయమ్, కోల్కత్త, కరులాయి, కేరంగ్.

అల్లాహ్ తఆలా వీరందరి ధనము, కుటుంబములో అనంత శుభములను కలిగించుగాక!

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాలస్తీనా కొరకు నేను దుఆ పిలుపు ఇస్తూనే ఉంటాను. ఇప్పటికి వారిని గుర్తు పెట్టుకోండి. తమ తమ పరిధిలో వారి పక్షాన మాట్లాడుతుండాలని ఇంతకు ముందు కూడ నేను చెప్పాను. ప్రజలకు ప్రత్యేకంగా రజాకీయ నాయకులకు చెప్పండి. ఇస్రాయీలీ ప్రభుత్వం తమ ఈ హింసలను నిలిపివేసే అవకాశము లేదనిపిస్తుంది. 2024వ సంవత్సరం కూడ యుద్ధ సంవత్సరమేనని ఇప్పుడు వారు తమ సైనికులకు సందేశం పంపారు. అల్లాహ్ తఆలా పాలస్తీనీయులను కరుణించుగాక! రీజన్‌లో కూడ యుద్ధం వ్యాపించే అవకాశముందని అంటున్నారు. తర్వాత ప్రపంచ యుద్ధం కూడ సంభవించ వచ్చును. బేరూత్ చుట్టు ప్రక్కలలో కూడ బాంబులు కురిపించడం మొదలు పెట్టారు. వీరిప్పుడు ముందుకే వెళుతున్నారు. తమ యుద్ధంను పరిమితం చేయండని బాహ్యంగా అమెరికా ప్రభుత్వం చెప్తున్నది. కాని ఇవి మాటలు మాత్రమే అనిపిస్తుంది. మెత్తగా వీరు మాట్లాడుతున్నారు. గాజా నుండి పాలస్తీనీయులను తరిమి వేయాలని, తర్వాత ఆ భూమిని వశపర్చుకోవాలని వారి అసలు ప్రణాళిక కనిపిస్తుంది. అల్లాహ్ తఆలా పాలస్తీనీయులను కరుణించుగాక! ముస్లింలను కూడ కరుణించుగాక! వారికి కూడ తెలివి తేటలను ప్రసాదించుగాక! ఈ కాలపు ఇమామ్ మాటను వీరు విని అంగీకరింతురు గాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*